క్లుప్తంగా

పరామర్శ



రామోజిపల్లిలో బాధిత కుటుంబాలను పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

పెద్దశంకరంపేట(మెదక్): మండల పరిధిలోని రామోజిపల్లిలో పిడుగుపాటుకు గురై మృత్యువాత పడిన రైతు కుటుంబాలకు నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి, ఎంపీపీ శ్రీనివాస్ పరామర్శించారు. అకాల వర్షాలకు రైతులు ఇబ్బందులు పడుతున్నారని, ప్రభుత్వం వెంటనే ధాన్యం కొనుగోలు చేసి, బాధిత కుటుంబాలకు న్యాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు యాకుబ్ తదితరులు పాల్గొన్నారు.

నివాళి



లక్ష్మి చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

నర్సాపూర్: తెలంగాణ పీసీసీ మాజీ ప్రధాన కార్యదర్శి దివంగత సోమన్నగారి లక్ష్మికి పలువురు కాంగ్రెస్ నాయకులు సోమవారం నివాళులర్పించారు. సోమవారం ఆమె వర్ధంతిని పురస్కరించుకొని ఆమె నివాసంలో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ఆమె భర్త రవీందర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు శేషాసాయిరెడ్డి, రాధాకిషన్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

సంగాయిపేట గిరిజన తండాలో వంద శాతం పోలింగ్

కొల్చారం(నర్సాపూర్): మండలంలోని సంగాయిపేట గ్రామ పంచాయతీ పరిధిలోని గిరిజన తండాలో పోలింగ్ స్టేషన్ 62/ఏలో వంద శాతం పోలింగ్ జరిగింది. తండాలో ఇటీవల నూతనంగా పోలింగ్ స్టేషన్ ఏర్పాటు చేశారు. ఈ పోలీస్ స్టేషన్ పరిధిలో 210 మంది ఓటర్లు ఉండగా అందరూ తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. తండాలో ఈ స్థాయిలో పోలింగ్ జరగడంపై సర్వత్ర హర్షం వ్యక్తం అయింది.

విద్యుత్ షాక్‌తో వ్యక్తికి తీవ్రగాయాలు

తూప్రాన్: సెల్ టవర్‌లో విద్యుత్ షాక్‌తో తీవ్ర గాయాలు అయిన సంఘటన పట్టణ పరిధిలోని వెంకటాపూర్(పీటీ)లో సోమవారం చోటు చేసుకుంది. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం.. ఘనపూర్ గ్రామానికి చెందిన మహేందర్ అనే వ్యక్తి గత కొంత కాలంగా సెల్ టవర్‌లో విధులు నిర్వర్తిస్తున్నాడు. ఈ క్రమంలోనే సెల్ టవర్‌లో డిజిల్ పోస్తున్న క్రమంలో విద్యుత్ షాక్ తగిలి తీవ్రగాయాలయ్యాయి. స్థానికులు గమనించి వెంటనే ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అనంతరం మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్ తరలించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

హామీలను విస్మరించిన కాంగ్రెస్ ప్రభుత్వం

తొగుట(దుబ్బాక): ప్రజలకిచ్చిన హామీలను అమ లు చేయకుండా అధికార కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి ఆరోపించారు. మండలంలోని వెంకట్రావుపేటలో సోమవారం పర్యటించి పోలింగ్ సరళిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అధికారంలోకి వచ్చిన ఐదు నెలల్లోనే రాష్ట్ర ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోందన్నారు. పదేళ్లుగా కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రజలకు చేసింది శూన్యమని విమర్శించారు. ఏటా రెండు కోట్ల ఉద్యోగాలిస్తామని యువతను మోసం చేసిందని ఆరోపించారు. బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు ప్రజలు బుద్ధి చెబుతారన్నారు. మెదక్ ఎంపీగా వెంకట్రామ్‌రెడ్డి విజయం ఖాయమని ధీమా వ్యక్తంచేశారు. రాష్ట్రంలో మెజార్టీ ఎంపీ స్థానాల్లో బీఆర్‌ఎస్ దక్కించుకుంటుందన్నారు. కేంద్ర ప్రభుత్వ ఏర్పాటులో బీఆర్‌ఎస్ పాత్ర కీలకంగా మారనున్నదన్నారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు బోంపల్లి మనోహర్‌రావు, మండల అధ్యక్షుడు రాంరెడ్డి, నాయకులు స్వామిగౌడ్, రాములు, లక్ష్మణ్ పాల్గొన్నారు.

నిజాంపేటలో 76 శాతం పోలింగ్ నమోదు

నిజాంపేట (మెదక్): మండల కేంద్రంలో ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు 76 శాతం పోలింగ్ నమోదు అయిందని ఎన్నికల అధికారులు తెలిపారు. ఈ మేరకు ఉదయం నుంచి ఓటర్లు ఎక్కువ సంఖ్యలో వచ్చి తమ తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మండలంలో పలు చోట్ల ఈవీఎంలు మొరాయించినప్పటికీ అధికారులు వెంటనే స్పందించి సరిచేశారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లుకు ఎలాంటి ఇబ్బంది లేకుండా 144 సెక్షన్ పోలీస్ భద్రత కల్పించారు.



పెద్దశంకరంపేటలో బారులు తీరిన ఓటర్లు



నిజాంపేట(మెదక్): చల్మెడ గ్రామంలో పోలింగ్ కేంద్రాల వద్ద బారులు తీరిన ఓటర్లు



రామాయంపేటలో తన భార్యతో కలిసి ఓటు వేసిన మున్సిపల్ చైర్మన్ జితేందర్‌గౌడ్

ప్రశాంతంగా పోలింగ్

జిల్లా వ్యాప్తంగా సోమవారం పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. ఆయా పోలింగ్ కేంద్రాల వద్ద ప్రజలకు సౌకర్యంగా ఉండేందుకు ఎన్నికల సిబ్బంది అన్ని ఏర్పాట్లు చేశారు. అలాగే పోలింగ్ తీరును అభ్యర్థులు పరిశీలించారు. పలు బూత్‌ల్లో ఓటు వేసేందుకు వచ్చిన ప్రజలతో పోలీసులు మాట్లాడి వసతులపై ఆరా తీశారు. గ్రామాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు ఏర్పాటు చేశారు. కొన్ని పోలింగ్ కేంద్రాల్లో ఈవీఎంలు మొరాయించడంతో అధికారులు సరిచేశారు.



తూప్రాన్‌లో ఓటు వేసిన మున్సిపల్ చైర్‌పర్సన్ మామిళ్ల జ్యోతికృష్ణ



నర్సాపూర్ రూరల్: సీతారాంపూర్‌లో మధ్యాహ్నం ఓటర్లు రాక ఖాళీగా కూర్చున్న పోలింగ్ సిబ్బంది



పాపన్నపేట(మెదక్): కొడుపాకలో మెదక్ ఎమ్మెల్యే రోహిత్



తూప్రాన్‌లో ..



నర్సాపూర్‌లో ఓటు వేసిన రాజమణి, మురళీయాదవ్ దంపతులు



రేగోడ్‌లో..



కొల్చారంలో ..



నర్సాపూర్‌లోని పోలింగ్ బూత్ వద్ద బారులు తీరిన ఓటర్లు



టేక్మాల్‌లో ఓటు హక్కును వినియోగించుకున్న మహిళలు



నర్సాపూర్‌లోని పోలింగ్ బూత్ వద్ద వైద్య సిబ్బంది



కౌడిపల్లి(నర్సాపూర్): కన్నారంలో బారులు తీరిన ఓటర్లు



రామాయంపేటలో ఓటు వేయడానికి బారులు తీరిన ఒకటో వార్డు కాలనీవాసులు



పాపన్నపేట(మెదక్): చీకోడ్ లింగాయపల్లిలో బెంచీలపై కూర్చున్న మహిళలు



శివ్వంపేటలో ఓటర్లకు మజ్జిగ అందిస్తున్న సిబ్బంది



చేగుంటలో కార్యకర్తలతో దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి



ఓటింగ్ సరళిని అధికారులను అడిగి తెలుసుకుంటున్న జిల్లా ఎస్పీ బాలస్వామి



కౌడిపల్లిలో పార్టీ నాయకులతో బీఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి, ఎమ్మెల్యే సునీతారెడ్డి



మనోహరాబాద్‌లో ఓటు వేసిన జెడ్పీ చైర్‌పర్సన్ హేమలత దంపతులు



చిలప్‌చెడ్(నర్సాపూర్): చిట్కుల్‌లో..



అల్లాదుర్గం: బహిరన్‌దిబ్బ పోలింగ్ కేంద్రంలో..



నార్సింగి మండలం నర్సంపల్లిలో..



మనోహరాబాద్(తూప్రాన్): ఓటర్లకు సూచనలిస్తున్న డీఎస్పీ వెంకట్‌రెడ్డి



వెల్దుర్తి(తూప్రాన్): పోలింగ్ కేంద్రంలో..

తండావాసుల ఆందోళన

శివ్వంపేట(నర్సాపూర్): మండల పరిధిలోని మల్లుపల్లి తండాలో పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేయకపోవడంపై తండా వాసులు సోమవారం ఆందోళన చేశారు. మల్లుపల్లి తండా గ్రామ పంచాయతీ వద్ద పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేయకుండా ఇదే పంచాయతీ పరిధిలో ఉన్న మల్లుపల్లిలో పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేయడంతో ఇబ్బందులు పడుతున్నామని తండావాసులు ఆరోపించారు. మల్లుపల్లి తండా గ్రామ పంచాయతీలో పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేయకపోవడంపై ఎన్నికలను బహిష్కరించి పంచాయతీ కార్యాలయం ఎదుట ఆందోళన చేశారు. ఈ విషయం తెలుసుకున్న తహసీల్దార్ శ్రీనివాస్‌చారి సంఘటన స్థలానికి చేరుకొని తండావాసులకు నచ్చచెప్పారు. ఈ విషయం ఉన్నతధికారుల దృష్టికి తీసుకెళ్లి వచ్చే ఎన్నికల్లో పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటుకు కృషి చేస్తామని చెప్పడంతో తండావాసులు ఆందోళన విరమించి, మల్లుపల్లి పోలింగ్ కేంద్రానికి చేరుకొని ఓటుహక్కు వినియోగించుకున్నారు.



ఆందోళన చేస్తున్న తండావాసులు



చిన్నశంకరంపేట(మెదక్): రుద్రారంలో ఓటర్లకు మజ్జిగను అందిస్తున్న బీఎల్‌ఓ

ఓటింగ్ సరళి పరిశీలన

చిన్నశంకరంపేట(మెదక్): బీఆర్‌ఎస్ మెదక్ ఎంపీ అభ్యర్థి చిన్నశంకరంపేట పోలింగ్ కేంద్రంలో ఓటింగ్ సరళి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మారెడ్డితో కలిసి బీఆర్‌ఎస్ నాయకులతో ఓటింగ్ సరళిపై మాట్లాడారు. అంతకు ముందు మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ కోర్విపల్లిలో ఓటు వినియోగించుకున్నారు. చిన్నశంకరంపేట మండలంలోని పలు గ్రామాల్లో ఎన్నికల సిబ్బంది ఓటర్లకు మజ్జిగను అందించారు.

ఆర్థిక సహాయం

దుబ్బాకరూరల్: మండలంలోని ఆకారం గ్రామానికి చెందిన మెట్ల శ్రీను అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న స్నేహి తులు రూ.74 వేలు మృతుడిద కూతురు పేరిట డిపాజిట్ పత్రాలు అందజేశారు. వీరంతా 1998–99 టెన్త్ బ్యాచ్ విద్యార్థులు.

ఓటు వేయలేక వెనుదిరిగిన యువకులు



కానిస్టేబుల్‌తో మాట్లాడుతున్న యువకులు

రామాయంపేట(మెదక్): మండలంలోని సుతారిపల్లి గ్రామంలో సరిగ్గా ఆరు గంటలకు ఓటు వేయడానికి వచ్చిన ఇద్దరు యువకులు సమయం మించిపోవడంతో నిరాశతో వెనుదిరిగారు. గ్రామానికి చెందిన సదరు యువకులు ఆరు గంటలకు పోలింగ్ కేంద్రానికి వెళ్లారు. ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు ఎన్నికల సిబ్బంది ఏజెంట్లకు సమాచారం అందజేసి ఆరుగంటలకు గేట్లు మూసివేశారు. దీనితో వారు ఓటు వేయకుండానే వెనుదిరిగారు. ఈ సందర్భంగా వారు కొద్దిసేపు సిబ్బందితో వాగ్వాదానికి దిగినా ఫలితం లేకపోయింది.

నిమిషం ఆలస్యంతో ఓటుకు దూరం



వెనుదిరిగిన వెళ్తున్న షేక్ కాలేక్

నర్సాపూర్ రూరల్: పట్టణంలోని 286 పోలింగ్ కేంద్రం వద్దకు ఒక్క నిమిషం ఆలస్యంగా వచ్చిన వ్యక్తిని ఓటు వేసేందుకు పోలింగ్ సిబ్బంది అనుమతించలేదు. నర్సాపూర్‌కు చెందిన షేక్ కాలేక్ పోలింగ్ సమయం దాటిపోతుందని పరిగెత్తుకుంటూ వచ్చాడు. అప్పటికే ఆరు గంటల ఒక నిమిషం అయింది. దీంతో పోలీస్ సిబ్బంది ఓటు వేసేందుకు అనుమతి ఇవ్వకపోవడంతో వెనుతిరిగి వెళ్లాడు.

కాంగ్రెస్‌పై ప్రజల విముఖత: సునీత

నర్సాపూర్: కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారంటీలు అమలు చేయకపోవడంతో ప్రజలు ఆ పార్టీపై విముఖతతో ఉన్నారని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతారెడ్డి పేర్కొన్నారు. సోమవారం ఆమె పట్టణంలో పోలింగ్ సరళిని నాయకులతో చర్చించారు. అనంతరం విలేకరులతో ఆమె మాట్లాడుతూ.. కాంగ్రెస్‌పై విముఖతతో ఉన్న ప్రజలు బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్ నాయకత్వంలో అమలైన పథకాలు గుర్తు చేసుకుంటూ తమ అభ్యర్థిని ఆదరించారన్నారు. కాంగ్రెస్ వైఫల్యాలే తమ పార్లమెంట్ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి విజయానికి దోహదపడుతాయని ధీమా వ్యక్తం చేశారు. 15రోజులుగా తమ పార్టీ నాయకులు, కార్యకర్తలు సమష్టిగా రాత్రింబవళ్లు తమ అభ్యర్థి విజయం కోసం కృషి చేశారని తెలిపారు. మెదక్ పార్లమెంట్ స్థానాన్ని బీఆర్‌ఎస్ దక్కించుకొని మళ్లీ బీఆర్‌ఎస్ జెండా ఎగురవేయడం ఖాయమని అన్నారు. పార్టీ కోసం పని చేసిన కార్యకర్తలకు పార్టీ అధిష్టానం అండగా ఉంటుందని వివరించారు. ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. కాగా నర్సాపూర్ నియోజకవర్గంలో సైతం బీఆర్‌ఎస్‌కు మెజారిటీ వస్తుందన్నారు. ఆమె వెంట మున్సిపల్ చైర్మన్ అశోక్‌గౌడ్, పార్టీ నాయకులు నయిమోద్దీన్, సత్యంగౌడ్, బాల్‌రెడ్డి, సూరారం నర్సింలు, మహ్మద్, జగదీశ్వర్, గోవర్దన్‌రెడ్డి, శ్రీశైలంయాదవ్ తదితరులు ఉన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే సునీతారెడ్డి

మొరాయించిన ఈవీఎంలు

రేగోడ్(మెదక్): మండల కేంద్రం రేగోడ్‌లోని 14వ బూత్‌లో ఈవీఎం మొరాయించగా వెంటనే స్పందించిన సెక్టార్ అధికారి జావీద్ మరో ఈవీఎంను ఏర్పాటు చేశారు.

కనిపించని జోష్

అసెంబ్లీ ఎన్నికల్లో ఆయా పార్టీల నేతలు ఓట్ల కోసం పడరాని పాట్లు పడ్డారు. కానీ పార్లమెంట్ ఎన్నికల్లో ఆ జోష్ కనిపించలేదు.

చిన్నశంకరంపేట(మెదక్): నార్సింగి మండల కేంద్రంలోని ఉర్దు మీడియం పాఠశాలలో ఏర్పాటు చేసిన 218 పోలింగ్ కేంద్రంలో ఈవీఎం మొరాయించగా.. అరగంట ఆలస్యంగా పోలింగ్ మొదలైంది. అలాగే వల్లూర్ గ్రామంలోనూ ఈవీఎం మొరాయించగా 45 నిముషాలు ఆలస్యంగా పోలింగ్ మొదలైంది. దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి నార్సింగి మండల కేంద్రంలో ఓటింగ్ సరళిని పరిశీలించారు.



రేగోడ్‌లో పోలింగ్ స్టేషన్‌లో మొరాయించిన ఈవీఎంను తరలిస్తున్న అధికారులు